“ఎవరైతే – ధర్మయుద్ధములో వీరునిగా మరణించే (షహీదుగా మరణించే) భాగ్యము ప్రసాదించమని – అల్లాహ్’ను హృదయపూర్వకంగా వేడుకుంటాడో, అల్లాహ్ అతని స్థానాన్ని షహీదు స్థాయికి పెంచుతాడు; అతడు తన ఇంటిలో మంచము పై మరణించినా సరే.”

సహ్ల్ ఇబ్న్ హునైఫ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి
వసల్లం ఇలా పలికినారు: “ఎవరైతే – ధర్మయుద్ధములో వీరునిగా మరణించే (షహీదుగా
మరణించే) భాగ్యము ప్రసాదించమని – అల్లాహ్’ను హృదయపూర్వకంగా వేడుకుంటాడో, అల్లాహ్
అతని స్థానాన్ని షహీదు స్థాయికి పెంచుతాడు; అతడు తన ఇంటిలో మంచము పై మరణించినా
సరే.”
[صحيح] [رواه مسلم]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ఎవరైతే అల్లాహ్ మార్గంలో అమరత్వాన్ని మరియు ఆయన మార్గంలో షహీదు కావడాన్ని కోరుకుంటాడో, మరియు అతడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకు తన సంకల్పములో నిజాయితీగా మరియు విశ్వాసపాత్రంగా ఉంటే, అల్లాహ్ అతని సంకల్పశుద్ధి, నిజాయితీ కారణంగా అతనికి అమరవీరుల హోదాను ప్రసాదిస్తాడు - అతడు ధర్మయుధ్ధములో (జిహాదులో) కాకుండా తన ఇంటిలోని మంచముపై మరణించినా సరే.

https://sunnah.global/hadeeth/te/show/3157